క్లుప్తంగా

మానవాళికి మొక్కలతోనే రక్షణ



గుడివాకలంక జెడ్పీ పాఠశాలలో మొక్క నాటుతున్న నాయకులు

ఏలూరు రూరల్: మానవాళి సంరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని ఎంపీపీ పెన్మత్స శ్రీనివాసరాజు అన్నారు. మన భూమి మన దేశం కార్యక్రమంలో భాగంగా సోమవారం గుడివాకలంక జెడ్పీ పాఠశాల ఆవరణలో ఆయన మాజీ ఎంపీపీ జయమంగళ రామారావు, గ్రామ పెద్దలతో కలిసి మొక్కలు నాటారు. మొక్కలతోనే మానవ జీవితం ముడిపడి ఉందన్నారు. మొక్కలను కాపాడితే, మొక్కలు మనల్ని కాపాడుతాయని అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటాలని సూచించారు. అభివృద్ధిలో భాగస్వాములవుతామని తొలుత విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

వాహనచోదకులకు జరిమానా

ఏలూరు టౌన్: మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ ఎస్.రాజశేఖర్ హెచ్చరించారు. మద్యం తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడ్డ 12 మందికి స్పెషల్ జ్యూడీషియల్ సెకెండ్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు న్యాయమూర్తి ఎండీ అబుతాలిబ్ పర్వేజ్ రూ.10 వేలు చొప్పున జరిమానా విధించారని తెలిపారు.

గుడివాకలంక వార్డు సభ్యుడిగా మణిరాజు



గుడివాకలంకలో మణిరాజుకు ఎన్నికపత్రం అందిస్తున్న అన్నపూర్ణేశ్వరి

ఏలూరు రూరల్: ఏలూరు మండలం గుడివాకలంక 8వ వార్డు సభ్యుడిగా సైదు అయ్యప్పమణిరాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆయనకు సోమవారం స్టేజ్–1 ఆఫీసర్ జీకే అన్నపూర్ణేశ్వరి నియామకపత్రం అందజేశారు. 14వ తేదీన నామినేషన్ల ఉపసంహరణ గడువు పూర్తయింది. గుడివాకలంక వార్డు సభ్యుడిగా అయ్యప్ప మణిరాజు ఒక్కడే బరిలో నిలవడంతో ఆయన ఎన్నికను అధికారులు అయ్యప్పమణిరాజు ప్రకటించారు. కలకుర్రు 8వ వార్డు ఎస్సీలకు కేటాయించారు. ఈ స్థానానికి ఎవ్వరూ నామినేషన్లు వేయలేదు.

త్యాగధనుల ఆశయాలను సాధిద్దాం

నగర మేయర్ షేక్ నూర్జహాన్



పార్కులో స్తూపాన్ని ఆవిష్కరించిన మేయర్ నూర్జహాన్



జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

ఏలూరు టౌన్: దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన సమరయోధుల ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నగర మేయర్ షేక్ నూర్జహాన్ అన్నారు. ఆజాదీకా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా సోమవారం ఏలూరు పత్తేబాద బృందావన్ పార్కులో వీరులకు వందనం కార్యక్రమం నిర్వహించారు. స్వాతంత్ర్యం కోసం త్యాగాలు చేసిన సమరయోధులు, దేశం కోసం ప్రాణాలర్పించిన రక్షణ సిబ్బంది, రాష్ట్ర పోలీస్, కేంద్ర సాయుధ దళాలకు చెందిన వీరుల పేర్లతో ఏర్పాటుచేసిన స్తూపాన్ని ఆమె ఆవిష్కరించారు. వీరులను స్మరిస్తూ ఘనంగా నివాళులర్పించారు. దేశ సమగ్రత, సంరక్షణకు పాటుపడతామంటూ ప్రతిజ్ఞ చేసి, నగరంలోని పలు ప్రాంతాల్లో మొక్కలు నాటారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ (ట్రైనీ) తిరుమణి శ్రీపూజ, నగర కమిషనర్ సంక్రాంతి వెంకటకృష్ణ, కార్పొరేటర్లు సబ్బన శ్రీనివాస్, జిజ్జువరపు విజయనిర్మల, తంగెళ్ల రాము, పార్టీ నాయకులు తోట శివ, ఎంఈ భాస్కరరావు, డీఈ తాతబ్బాయి తదితరులు ఉన్నారు.

జాతీయ జెండాతో ర్యాలీ

ఏలూరు (ఆర్ఆర్‌పేట): స్థానిక లక్ష్మీవారపుపేటలోని ఏఆర్‌డీజీకే మున్సిపల్ హై స్కూల్ సిబ్బంది, పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో 76వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం 120 అడుగుల భారీ జాతీయ జెండాతో నగర వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో భరతమాత, భగత్ సింగ్, మహాత్మాగాంధీ, అల్లూరి సీతారామరాజు వేషధారులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు దొండపాటి ఉజ్వల, స్కూల్ ఇన్‌చార్జి ఉన్నమట్ల కాంతి జయకుమార్ మాట్లాడుతూ స్వతంత్ర సమరయోధుల అడుగుజాడల్లో నడవాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో పి.వెంకటేశ్వరరావు, గొంతిన రామకృష్ణ, మింద రామకృష్ణ, పైడా పుల్లారావు, శానం సురేష్, గరికపాటి జయరాం, నంబూరి రంగబాబు, భూక్యా రామారావు, పూర్వ విద్యార్థుల సంఘం సభ్యులు పాల్గొన్నారు.

జెండాల పంపిణీ



జాతీయ జెండాలను పంపిణీ చేసిన ఎడ్వర్డ్

స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక ఆంటినోరీ సోషల్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో ఆ సంస్థ ప్రతినిధి తోట ఎడ్వర్డ్ ఏలూరు, దెందులూరు మండలాల్లోని పలు పాఠశాలల్లో జాతీయ జెండాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ జెండా స్ఫూర్తిని, ఔన్నత్యాన్ని విద్యార్థులకు తెలియజేయాలనే లక్ష్యంతో జెండాను పంపిణీ చేస్తున్నట్టు చెప్పారు. స్వాతంత్ర్య పోరాటంలో దేశ నాయకుల త్యాగాలను విద్యార్థులు స్మరించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో బీసీహెచ్ దుర్గాంబ, ఆర్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారుల ర్యాలీ



ఏలూరులో తిరంగా ర్యాలీలో పాల్గొన్న క్రీడాకారులు

ఏలూరు రూరల్: జిల్లా క్రీడాప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో క్రీడాకారులు ఏలూరులో తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఉదయం 7 గంటలకు ఇండోర్‌స్టేడియం నుంచి కొత్త బస్టాండ్, ఫైర్‌స్టేషన్ మీదగా డీఈఓ కార్యాలయం, రిజిష్టర్ కార్యాలయం మీదగా ర్యాలీ ఇండోర్‌స్టేడియం చేరింది. జెండాలు చేతబూని స్కేటింగ్ చేస్తున్న చిన్నారులు ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో డీఎస్‌డీఓ డి.శ్రీనివాస్, పీఈటీ అసోసియేషన్ కార్యదర్శి రమేష్, యూత్ సర్వీస్ సూపరింటెండెంట్ కెనడీ, పలువురు సీనియర్ క్రీడాకారులు, శిక్షకులు పాల్గొన్నారు.

జంగారెడ్డిగూడెం కమిషనర్‌పై చర్యలు తీసుకోవాలి



కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న రజకులు

ఏలూరు (టూటౌన్): రజకుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం, హైకోర్టు, కొవ్వూరు కోర్టు, జిల్లా కలెక్టర్ ఇచ్చిన ఆదేశాలను అమలు చేయకుండా జంగారెడ్డిగూడెం అక్కమ్మ కోనేరుపై తప్పుడు సమాచారం ఇచ్చిన మున్సిపల్ కమిషనర్ భవానీ ప్రసాద్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ రజకులు ఏలూరు కలెక్టరేట్ వద్ద సోమవారం ధర్నా చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్‌కు వినతి పత్రం అందజేశారు. అక్కమ్మ కోనేరులో 600 కుటుంబాలు రజక వృత్తి చేసుకుంటున్నారని పేర్కొన్నారు. ఈ చెరువును రజకులకు లీజుకు ఇవ్వాలని 1982లో నాటి జిల్లా కలెక్టర్ పంచాయతీ అధికారికి హైకోర్టు ఆదేశాలు ఇచ్చిందని గుర్తుచేశారు. 2014లో జంగారెడ్డిగూడెం నగర పంచాయతీలో చెరువు లీజు కట్టించుకోమని రజకులు అడిగినా కట్టించుకోలేదన్నారని వివరించారు. కేంద్ర సుందరీకరణ పథకం ముసుగులో కమిషనర్ భవానీ ప్రసాద్ రజకుల చెరువుపై కావాలనే తప్పుడు సమాచారం ఇచ్చారని విమర్శించారు. తమ చెరువును తమకే ఇవ్వాలని కోరారు. రజక సంఘం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షులు చిలకలపల్లి కట్లయ్య, జంగారెడ్డిగూడెం నాయకులు తూటికుంట దుర్గారావు, పడిగల్ల శ్రీనువాసు, పున్నాగ సత్యనారాయణ, మందపల్లి గంగరాజు, సరం శ్రీనివాసరావు, వేములపూడి రాజబాబు, మొటిమర్రి సూరిబాబు, మడక అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

మణిపూర్ మారణకాండపై నిరసన



కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న మహిళలు

ఏలూరు (టూటౌన్): మణిపూర్ మారణకాండను నిరసిస్తూ ప్రగతిశీల మహిళా సంఘం (పీవోడబ్ల్యూ) ఆధ్వర్యంలో సోమవారం ఏలూరు కలెక్టరేట్ వద్ద ధర్నా చేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ కాషాయ కార్పొరేట్ రాజకీయాలతోనే మణిపూర్ మంటలు రేగుతున్నాయని, వీటికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, సంఘ్ పరివార్ బాధ్యత వహించాలని అన్నారు. మణిపూర్ అల్లర్లకు కారకులైన దోషులందరినీ తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని, రాష్ట్ర ప్రభుత్వాన్ని భర్తరఫ్ చేసి మణిపూర్‌లో శాంతిని నెలకొల్పాలని డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టరేట్‌లో వినతి పత్రం అందజేశారు. ధర్నాకు చిట్టిపాటి వెంకటేశ్వరరావు తదితరులు నాయకత్వం వహించగా, పెద్ద సంఖ్యలో మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అమ్మపాలెంకు బస్సు సర్వీసును పునరుద్ధరించాలి



డీఆర్‌ఓకు వినతి పత్రం అందిస్తున్న రవిప్రకాష్

ఏలూరు (టూటౌన్): పెదవేగి మండలం అమ్మపాలెం గ్రామానికి ఆర్టీసీ బస్సు సర్వీసును పునరుద్ధరించాలని దళిత సేన రాష్ట్ర అధ్యక్షుడు జిజ్జువరపు రవిప్రకాష్ స్పందన కార్యక్రమంలో డీఆర్‌ఓకి వినతి పత్రం అందజేశారు. అమ్మపాలెం గ్రామం నుంచి నిత్యం విద్య, ఆస్పత్రులు, వ్యాపారపరమైన పనుల కోసం వచ్చే విద్యార్థులు, ప్రజలు బస్సు సౌకర్యం లేక అసౌకర్యానికి గురవుతున్నారని తెలిపారు. గతంలో ఉన్న బస్సు సౌకర్యాన్ని పునరుద్ధరించాలని కోరారు. కార్యక్రమంలో దళిత సేన కార్యదర్శి పింగుల ఇధియా, లింగపాలెం మండలం దళిత సేన మహిళా అధ్యక్షురాలు విజయమ్మ, తగరం దేవదాసు, లక్కపాము దాసు తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా డీఈఎల్‌ఈడీ పరీక్షలు

ఏలూరు (ఆర్ఆర్‌పేట): డీఈఎల్‌ఈడీ 3వ సెమిస్టర్, ద్వితీయ సంవత్సరం సప్లిమెంటరీ పరీక్షల్లో భాగంగా సోమవారం నిర్వహించిన పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగాయి. సెమిస్టర్ పరీక్షలకు 148 మంది విద్యార్థులకు 145 మంది, సప్లిమెంటరీ పరీక్షకు 110 మందికి 54 మంది హాజరయ్యారు. మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని జిల్లా విద్యాశాఖాధికారి పి.శ్యామ్ సుందర్ తెలిపారు.

కూరగాయల ధరలు

ఏలూరు నగరంలోని రైతు బజార్లలో కూరగాయల ధరలు

కూరగాయలు	కిలో ధర	కూరగాయలు	కిలో ధర
టమాటాలు	60	అరటి కాయ (1)	07-10
వంకాయలు (గులాబీ)	40	చిక్కుడు కాయలు	50-74
వంకాయలు (కాంతులు)	44	చామదుంపలు	44
వంకాయలు (తెలుపు)	44	ములక్కాడలు	07-10
బెండకాయలు	24	కంద	36
పచ్చిమిర్చి	50-60	బీట్‌రూట్	36
కాకర కాయలు	50	కీరా దోస	40
బీరకాయలు	36	ఫ్రెంచ్‌బీన్స్	72
బీరకాయలు (పందిరి)	44	అల్లం	140-240
క్యాబేజీ	30	కొత్తిమీర (కట్ట)	17
క్యారెట్	36	పాలకూర	15
దొండకాయలు	36	చుక్కకూర	15
బంగాళదుంపలు	26	తోటకూర	12
ఉల్లిపాయలు	28	గోంగూర	07
గోరుచిక్కుడు	44	పుదీనా	05
దోసకాయలు	30-44	బఠాణి	--
ఆనబకాయ (1)	15-20	క్యాప్సికమ్	76
పొట్లకాయ(1)	15-25	చిలకదదుంప	36

ఆర్టీసీ సమాచారం

ఏలూరు ఆర్టీసీ డిపో నుంచి దూరప్రాంతాలకు వెళ్లే బస్సుల సమయాలు, రిజర్వేషన్ వివరాలు

ఏసీ బస్సులు..

బస్సు రూటు	సమయం	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా విజయవాడ (ఇంద్ర)	21.00	02
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా ఖమ్మం (ఇంద్ర)	21.00	02
ఏలూరు - బీహెచ్‌ఈఎల్ (అమరావతి)	22.00	04
ఏలూరు - తిరుపతి(ఇంద్ర)	19.00	19

సూపర్ లగ్జరీ

బస్సు రూటు	సమయం	సర్వీస్ నంబర్	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు -బీహెచ్‌ఈఎల్	21.45	4820	00
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా కే.కోట	19.30	4796	00
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా రామచంద్రపురం	19.45	4798	00
ఏలూరు -జీడిమెట్ల వయా ఖమ్మం	20.15	4804	00
ఏలూరు -ఈసీఐఎల్	22.30	4814	01
ఏలూరు -బీహెచ్‌ఈఎల్	08.00	4794	రద్దు
ఏలూరు - బీహెచ్‌ఈఎల్	22.15	34820	02
ఏలూరు - విశాఖపట్నం	12.00	4840	34
ఏలూరు -విశాఖపట్నం	22.00	4838	రద్దు
ఏలూరు -తిరుపతి	16.00	4830	10
ఏలూరు - బీహెచ్‌ఈఎల్ వయా ఖమ్మం	20.00	98516	26
ఏలూరు -బీహెచ్‌ఈఎల్	21.40	98507	33

కొబ్బరి రైతుల నిరసన

ఏలూరు (టూటౌన్): కొబ్బరి రైతుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఏపీ రైతు సంఘం, కొబ్బరి రైతుల సంఘం జిల్లా కమిటీల ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ వద్ద ధర్నా చేశారు. మొలకలు వచ్చిన, ఎండు కొబ్బరి కాయలను రోడ్డుపై వేసి నిరసన వ్యక్తం చేశారు. కొబ్బరి రైతులను ఆదుకోవాలని ప్లకార్డులను ప్రదర్శించారు. ఏపీ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కె.శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు నిమ్మగడ్డ నర్సింహా, ప్రాంతీయ కొబ్బరి రైతుల సంఘం ఉపాధ్యక్షులు బొల్లి రామకృష్ణ మాట్లాడారు.

కళాశాలకు కంప్యూటర్ల వితరణ



కాలేజీకి కంప్యూటర్లను అందిస్తున్న రాజశేఖర్

పెదపాడు: విద్యార్థులు కళాశాలలో ఉన్న మౌలిక వసతులను సద్వినియోగం చేసుకొని మంచి ఫలితాలు సాధించాలని సొసైటీ అధ్యక్షుడు అక్కినేని రాజశేఖర్ కోరారు. స్థానిక జూనియర్ కళాశాలలో ఓపీ కోర్సు అధ్యాపకుడు పసుపులేటి రాధాకృష్ణ, దాతల సాయంతో రెండు కంప్యూటర్లను కొనుగోలు చేసి రాజశేఖర్ చేతుల మీదుగా కళాశాల ప్రిన్సిపాల్ జి.సుబ్రహ్మణ్యేశ్వరరావుకు అందించారు. సీఎం జగన్ విట్ కాలేజీతో జిల్లా ఫస్ట్ వచ్చిన వారికి ఉచిత సీటు ఇవ్వాలన్న ఒప్పందం మేరకు తమ కళాశాల విద్యార్థి సుబ్రహ్మణ్యం జిల్లాలో మొదటి స్థానం సాధించడంతో విట్ అమరావతిలో ఉచిత సీటు లభించిందని ప్రిన్సిపాల్ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

నీటి వృథాకు అడ్డుకట్ట

దెందులూరు: ఇటీవల కురిసిన వర్షాలకు పోలవరం నీటితో ఇతర ప్రాంతాల నుంచి అధికంగా వస్తోన్న వర్షపునీరు సైఫన్ వద్ద కృష్ణా కాలువలోకి పోతోంది. ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, మంత్రి అంబటి రాంబాబులతో మాట్లాడి దెందులూరు మండలంలో 12 వేల ఎకరాలకు సాగునీరు విడుదల చేయించారు. ఆ నీరు వృథాగా పోకుండా వైఎస్సార్‌సీపీ దెందులూరు కమిటీ అధ్యక్షుడు పోకల రాంబాబు ఆధ్వర్యంలో నాయకులు, పలువురు రైతులతో శ్రమదానం చేసి అడ్డుకట్ట వేశారు. దీంతో మండలంలోని దిగువ ప్రాంతాలకు నీరు వెళుతోంది. కార్యక్రమంలో విజయవాడ కనకదుర్గమ్మ ఆలయ కమిటీ ట్రస్టు బోర్డు డైరెక్టర్ తొత్తడి వేదకుమారి, ఏఎంసీ డైరెక్టర్ పులిపాటి శ్యామలాదేవి, సొసైటీ చైర్మన్ కొలుసు గణపతిరావు, ఎంపీటీసీ పులిపాటి ఆనంద్, కట్టా వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ఐలు మహాసభలు విజయవంతం



ఓరుగంటి శైలజ, ఐలు ఉపాధ్యక్షురాలు

ఏలూరు (టూటౌన్): ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ 12వ రాష్ట్ర మహాసభలు గుంటూరులో ఈ నెల 12, 13 తేదీల్లో విజయవంతంగా నిర్వహించామని ఐలు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఓరుగంటి శైలజ తెలిసోమవారం ఏలూరులో వెల్లడించారు. ఐలూ రాష్ట్ర అధ్యక్షుడిగా సుంకర రాజేంద్ర ప్రసాద్ తిరిగి ఎన్నికయ్యారని, ప్రధాన కార్యదర్శిగా నల్లూరి మాధవరావు, రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా శైలజ, రాష్ట్ర గౌరవ అధ్యక్షుడిగా దిగుపాటి రాజగోపాల్, రాష్ట్ర కమిటీ సభ్యులుగా కామన మునిస్వామి, ఎస్ఎన్ కట్టా, గెద్దా విజయభాస్కర్, పీవీపీ లక్ష్మి ఎన్నికయ్యారని వివరించారు. మహాసభల్లో పలు తీర్మానాలు ఆమోదించినట్లు తెలిపారు.